GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 97 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 14-12-2024 | పేజీలు : 3

## అల్లు అర్జున్‌పై కేసు విత్‌డ్రా చేసుకుంటా


**టి మీడియా, డిసెంబర్ 13,హైదరాబాద్:** సినీ నటుడు అల్లు అర్జున్‌పై నమోదైన కేసు మరో మలుపు తిరిగింది. తొక్కిసలాట ఘటనలో మృతిచెందిన రేవతి భర్త భాస్కర్ స్పందించారు. ఈ కేసును విత్ డ్రా చేసుకుంటానని తెలిపారు. అల్లు అర్జున్‌ను విడుదల చేయాలని కోరారు. ఈ ఘటనతో ఆయనకు సంబంధం లేదని పేర్కొన్నాడు. నా కుమారుడు 'పుష్ప 2' సినిమా చూస్తానంటే సంధ్య థియేటర్‌కు తీసుకెళ్లా. ఇందులో అల్లు అర్జున్ తప్పేం లేదు. ఆయన్ను అరెస్టు చేయనున్నట్టు పోలీసులు నాకు సమాచారం ఇవ్వలేదు. ఆస్పత్రిలో ఉన్న నేను ఫోన్‌లో అల్లు అర్జున్ అరెస్టు వార్త చూశా. కేసు విత్‌డ్రా చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నా" అని భాస్కర్ ఓ వీడియోలో పేర్కొన్నారు.



# వన్ డే షార్ట్ థ్రిల్లర్ ఫిల్మ్

- ఊహించని అల్లు అర్జు అరెస్ట్
- టాలీవుడ్‌ని వెంటాడుతున్నకేసులు









**టి మీడియా, డిసెంబర్ 13,హైదరాబాద్ బ్యూరో:**జరిగింది విషాదం.. మళ్లీ జరక్కుండా చూసుకుందాం.. మనస్ఫూర్తిగా క్షమాపణ చెబుతున్నా అని వీడియో సందేశమిచ్చిన పుష్పరాజ్ అరెస్టు అంచులదాకా వెళ్లారు.ఓ థియేటర్‌లో జరిగిన దుర్ఘటన స్టార్ హీరో అరెస్ట్ దాకా వస్తుందని ఊహించలేదెవరూ..! సూపర్‌డూపర్ హిట్ జోష్‌లో ఉన్న పుష్ప ఇంటి తలుపలు తట్టారు హైదరాబాద్ పోలీసులు. యువ్వార్ అండర్ అరెస్ట్ అంటూ ఏకంగా పోలీసు స్టేషన్‌కు తరలించారు. వైద్యపరీక్షల తర్వాత మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచటంతో రెండు వారాల రిమాండ్ విధించింది న్యాయస్థానం. అనంతరం నాటకీయ పరిణామాలతో హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేయడం, ఆ తర్వాత మధ్యంతర బెయిల్ పిటిషన్ చకచకా జరిగిపోయాయి. చివరికి హీరో రేంజ్‌లోనే వెంటనే అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం తీర్పు వెలువరించింది. పుష్ప సిన్మాతో వరల్డ్ వైడ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న అల్లు అర్జున్ అరెస్ట్ అయ్యారన్న వార్తతో దేశమంతా షాక్.పుష్ప-2 రిలీజ్ సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాట ఘటనలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయింది. ఆమె కొడుకులు ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ కేసుతో సంబంధం ఉందంటూ హీరో అల్లు అర్జున్‌ని అరెస్ట్ చేశారు చిక్కడపల్లి పోలీసులు. వారంలో వెయ్యి కోట్ల రూపాయల కలెక్షన్స్‌తో రికార్డులన్నీ బ్రేక్ చేస్తోంది పుష్ప2. ఈ సందర్భంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన థాంక్యూ ఇండియా మీట్‌లో పాల్గొని హైదరాబాద్‌కి తిరిగి రాగానే అరెస్టయ్యారు పుష్పరాజ్. డిసెంబర్ 4వ తేదీన పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా అల్లు అర్జున్ సంధ్య థియేటర్‌కు వచ్చినప్పుడు అభిమానులు పోటెత్తారు. తొక్కిసలాటలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోగా బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనకు సంబంధించి బీఎన్ఎస్ 105, 118(1) రెడ్ విత్ 3/5 %దీచీ% సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు అల్లు అర్జున్‌ని ఏ11గా చేర్చారు.అల్లు అర్జున్ థియేటర్‌కు వచ్చినప్పుడు భద్రతాపరంగా జాగ్రత్తలు తీసుకోనందుకు థియేటర్ యాజమాన్యంపై కూడా వివిధ సెక్షన్ల కింద చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేశారు. తనపై పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టి వేయాలని కోరుతూ.. అల్లు అర్జున్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దానిపై విచారణకు ముందే పోలీసులు అల్లు అర్జున్‌ని అరెస్ట్ చేసి నాంపల్లి కోర్టుకు తరలించారు. హీరో వచ్చినా థియేటర్ యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వలేదని, ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదనేది పోలీసుల వెర్షన్. అయితే తాను రావడం వల్లే ఈ ప్రమాదం జరిగిందనడం అవాస్తవమంటున్నారు అల్లు అర్జున్. సినిమా విడుదలైనప్పుడు థియేటర్‌కు వెళ్లడం సహజమేనని, కానీ ఇలాంటి సంఘటన జరుగుతుందని తాను ఊహించలేదని ఆయన స్టేట్మెంట్ ఇచ్చారు.తొక్కిసలాట ఘటనపై కేసు నమోదు కాగానే జరిగిన ఘటనపై విచారం వ్యక్తం చేశారు బన్నీ. మృతురాలి కుటుంబానికి 25 లక్షల రూపాయల ఆర్థిక సాయం కూడా ప్రకటించారు. తొక్కిసలాట ఘటనలో కొందరి అరెస్ట్‌తో హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. అయితే ఢిల్లీ సక్సెస్ మీట్ నుంచి తిరిగి రాగానే పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు. అరెస్ట్ సందర్భంగా బన్నీ ఇంటి దగ్గర హైడ్రామా చోటుచేసుకుంది. తండ్రిని కారు నుంచి దించేసి పోలీసులతో వెళ్లిపోయారు అల్లు అర్జున్. అల్లు అర్జున్ అరెస్ట్‌పై న్యాయస్థానంలో సుదీర్ఘ వాదనలు జరిగాయి. హైకోర్టులో క్వాష్ పిటిషన్ విచారణలో ఉందని, అల్లు అర్జున్‌కి కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని వాదించారు ఆయన తరుపు లాయర్లు. వాదోపవాదాల తర్వాత నాంపల్లి కోర్టు అల్లు రెండు వారాల రిమాండ్ విధించింది. దీంతో ఆయన్ని చంచల్‌గూడ జైలుకు తరలించారు.వారం రోజులుగా వరల్డ్ వైడ్ ప్రభంజనం సృష్టిస్తోంది పుష్ప2 సిన్మా. నార్త్‌లో కూడా కలెక్షన్ల దుమ్మురేగుతోంది. ఈ సమయంలో సక్సెస్ మీట్లలో పాల్గొంటున్న హీరో అరెస్ట్ వార్త దేశమంతా చర్చనీయాంశమైంది. హీరో అరెస్ట్ సంచలనం సృష్టించటంతో.. సీఎం రేవంత్‌రెడ్డి దీనిపై స్పందించారు. చట్టం తన పనితానుచేసుకుపోతుందన్న సీఎం.. ఇందులో తన జోక్యమేమీ ఉండదన్నారు. చట్టం ముందు అందరూ సమానులేనని రేవంత్‌రెడ్డి స్పందించారు. అయితే విపక్ష పార్టీల స్పందన మరోలా ఉంది. అల్లు అర్జున్ అరెస్ట్‌ను బీఆర్ఎస్, బీజేపీ ఖండించాయి. జాతీయ పురస్కారం అందుకున్న అల్లు అర్జున్‌ని అరెస్ట్ చేయడం.. పాలకుల అభద్రతా భావానికి పరాకాష్టన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు. అల్లు అర్జున్ అరెస్ట్ సందర్భంగా పోలీసులు వ్యవహరించిన తీరును అర్జున్‌కి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తప్పుపట్టారు. ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సైతం అల్లు అర్జున్ అరెస్ట్‌ని ఖండించారు. వీరికి తోడు సినీ ప్రముఖులు అల్లు అర్జున్ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించారు.థియేటర్‌లో తొక్కిసలాటకు హీరో కారణమెలా అవుతారన్న చర్చ మొదలైంది. భద్రతాపరమైన వైఫల్యాలకు నటీనటులను బాధ్యులనెలా చేస్తారని సంధ్య థియేటర్ ఘటనపై పరోక్షంగా స్పందించారు బాలీవుడ్ నటుడు వరుణ్‌థావన్. అసలా ప్రీమియర్‌కి అనుమతి ఉందా? అల్లు అర్జున్ థియేటర్‌కి వస్తున్నట్లు పోలీసులకు సమాచారం ఉందా అన్నదానిపై భిన్నవాదనలు నడుస్తున్నాయి. తాము పోలీసులకు ముందే లేఖ రాశామని థియేటర్ యాజమాన్యం చెబుతుంటే, పోలీసులు పర్మిషన్ ఇవ్వలేదన్నారు జీపీ. అర్జున్ థియేటర్‌కి వస్తున్నట్లు పోలీసులకు సమాచారం ఉందని ఆయన లాయర్లు వాదిస్తే.. హీరో హీరోయిన్లని పిలవొద్దని థియేటర్ యాజమాన్యానికి పోలీసులు ముందే చెప్పారని జీపీ వాదించారు. అదీ కాక థియేటర్‌కు ఓపెన్ టాప్ వాహనంలో ర్యాలీ రావడంతోనే తొక్కిసలాట జరినట్లు కోర్టుకు నివేదించారు.అరెస్ట్ గురించి తెలియగానే చిరంజీవి దంపతులతో పాటు మెగాస్టార్ సోదరుడు నాగబాబు అల్లు అర్జున్ ఇంటికి వెళ్లారు. సినీరంగ ప్రముఖులు, అభిమానులు కోర్టు దగ్గరికి తరలివచ్చారు. అల్లు అర్జున్‌పై నాన్‌బెయిలబుల్ కేసు పెట్టడంపై అభిమానుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. నేరం రుజువైతే బీఎన్ఎస్ 105 సెక్షన్ కింద ఒక వ్యక్తి మరణానికి పరోక్షంగా కారణమైతే.. 5 నుంచి పదేళ్లు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. బి ఎన్ ఎస్ 118 (1) కింద ఏడాది నుంచి పదేళ్ల పాటు జైలు పడే అవకాశం ఉంది. తొలిసారి టాలీవుడ్ అగ్రహీరో అరెస్ట్ కావడం తెలుగురాష్ట్రాలనే కాదు యావత్‌దేశాన్నీ కుదిపేస్తోంది.

సిన్మా ఫంక్షన్ జరిగితే, ప్రముఖ హీరో హీరోయిన్లు వస్తున్నారంటే జనం సహజంగానే పోటెత్తుతారు. చాలావరకు ఫంక్షన్లు సాఫీగానే జరిగినా.. అభిమానుల అత్యుత్సాహంతోనో, జనసమ్మర్దంతో కొన్నిచోట్ల పరిస్థితి అదుపుతప్పుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి ఘటనలు గతంలోనూ కొన్ని జరిగాయి. అభిమానులు పరిమితికి మించి రావటంతో నోవాటెల్‌లో దేవర సిన్మా ఈవెంట్‌ని గతానుభవాలతో రద్దు చేయాల్సి వచ్చింది. గతేడాది జనవరిలో మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య విజయోత్సవ వేడుకలను హనుమకొండ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో నిర్వహించారు. గేట్ ఓపెన్ చేయగానే అభిమానులు దూసుకురావటంతో తొక్కిసలాట జరిగి కొంతమంది గాయపడ్డారు.తాజాగా సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో యాజమాన్యంపైనే కేసు పెడతారనుకున్నారు. గానీ.. చివరికది అల్లు అర్జున్ గుమ్మం దాకా వస్తుందని ఎవరూ ఊహించలేకపోయారు. ఓ పక్క పుష్ప-2 సిన్మా రికార్డులు బ్రేక్ చేస్తున్న టైంలో.. ఇలాంటి బ్రేకింగ్ న్యూస్ వినాల్సి వస్తుందని అనుకోలేదెవరూ..! అందుకే దేశమంతా ఇప్పుడు అల్లు అర్జున్ అరెస్ట్ గురించే చర్చ.ఇక చివరికి రిమాండ్‌కి నాంపల్లి కోర్టు ఆదేశించిన.. కాసేపటికే హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అరెస్టే ఓ సంచలనమైతే.. కోర్టుల్లో వాదోపవాదాలు, తీర్పులతో కొన్ని గంటలపాటు నరాలు తెగే ఉత్కంఠ. నాంపల్లి కోర్టు రెండు వారాల రిమాండ్ విధిస్తే, అల్లు అర్జున్‌ని జైలులో అడుగుపెట్టగానే మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది హైకోర్టు. అల్లు అర్జున్‌పై పెట్టిన సెక్షన్లు ఈ కేసుకు వర్తించవని అభిప్రాయపడ్డ హైకోర్టు.. 4వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. దీంతో అప్పటిదాకా టెన్షన్ పడ్డ ఫ్యామిలీ, ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు. చంచల్‌గూడ జైల్లోకి అడుగుపెట్టి.. కాసేపటికే తిరిగొచ్చేశారు పుష్పరాజ్.రిమాండ్ కాస్తా రిలీజ్‌గా మారటంతో పుష్పరాజ్ హ్యాపీ. కేసు టెన్షన్ లేకుండా కొన్ని వారాలపాటు సిన్మా సక్సెస్‌ని ఆయన ఎంజాయ్ చేయొచ్చు. అయితే ఈమధ్య టాలీవుడ్‌ని ఏవో ఒక కేసులు వెంటాడుతున్నాయి. లైంగిక వేధింపుల కేసులో ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ జైలుకెళ్లాల్సి వచ్చింది. బెయిల్‌పై బయటికొచ్చినా ఈ కేసు ఆయన కెరీర్‌కి మైనస్‌గా మారింది. ప్రముఖ హీరో నాగార్జున ఎన్-కన్వెన్షన్ కూల్చివేత టాలీవుడ్‌లో కలకలం రేపింది. ఆ తర్వాత తమపై అనుచిత వ్యాఖ్యలతో మంత్రి కొండా సురేఖపై న్యాయపోరాటానికి దిగింది నాగార్జున ఫ్యామిలీ. జర్నలిస్టులపై దాడికి పాల్పడ్డ మోహన్‌బాబుపై ఇప్పటికే హత్యాయత్నం కేసు నమోదైంది. ప్రస్తుతం ఆయన పరారీలో ఉన్నారు. తాజాగా అల్లు అర్జున్ ఎపిసోడ్ టాలీవుడ్‌నే కాదు మొత్తం సిన్మా ఇండస్ట్రీనే కుదిపేసింది..!

## నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి

### ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి



**టి మీడియా, డిసెంబర్ 13,ఢిల్లీ :**తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన పెండింగ్ గ్రాంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ సహా పలు కొత్త రైల్వే లైన్ అంశాలను రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లారు.రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న విధంగా తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు పెండింగ్‌లో ఉన్న రూ.1,800 కోట్ల గ్రాంటును వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. శుక్రవారం(డిసెంబర్ 13) నిర్మల సీతారామన్‌తో సమావేశమైన రేవంత్ రెడ్డి.. పలు అంశాలపై చర్చించారు. పునర్విభజన చట్టంలో తెలంగాణలోని తొమ్మిది జిల్లాలకు ఏటా రూ.450 కోట్ల చొప్పున గ్రాంటు విడుదలకు అంగీకరించినా.. కొన్నేళ్లుగా వాటిని విడుదల చేయలేదని ఆమె దృష్టికి తీసుకెళ్లారు.

అలాగే, రాష్ట్ర పునర్విభజన తర్వాత హైదరాబాద్‌లోని హైకోర్టు, రాజ్ భవన్, లోకాయుక్త, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, జ్యుడీషియల్ అకాడమీ సహా ఇతర ఉమ్మడి సంస్థల నిర్వహణను తెలంగాణ ప్రభుత్వమే భరించిందని సీఎం రేవంత్ కేంద్రమంత్రికి వివరించారు. ఆయా సంస్థల విభజన పూర్తయ్యే వరకు నిర్వహణకు అయిన రూ.703.43 కోట్లను ప్రభుత్వమే భరించిందని, అందులో ఏపీ వాటా రూ.408.49 కోట్లను ఇప్పించాలని కోరారు. పునర్విభజన చట్టంలోని జనాభా ప్రాతిపదికన రావాలని మొత్తంలో ఏపీ నుంచి తెలంగాణకు రూ.495.20 కోట్లు సర్దుబాటు చేయాల్సి ఉందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు.

అనంతరం కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి.. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అంశాన్ని ఆయనతో చర్చించారు. వికారాబాద్ %-% కృష్ణా స్టేషన్ మధ్య కొత్త రైలు మార్గం, కల్వకుర్తి %-% మాచర్ల మధ్య నూతన రైలు మార్గం మంజూరు చేయాలని కోరారు. డోర్నకల్ %-% మిర్యాలగూడ, డోర్నకల్- గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పునఃపరిశీలించాలని రైల్వేమంత్రిని కోరారు సీఎం రేవంత్ రెడ్డి.

## అత్యంత శక్తిమంతమైన మహిళ

### నిర్మలా సీతారామన్..


#### -వరుసగా ఆరోసారి ఛాన్స్!



**టి మీడియా, డిసెంబర్ 13,ఢిల్లీ :**ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన మహిళల జాబితాను ఫోర్బ్స్ 2024 విడుదల చేసింది. ఈ జాబితాలో భారత్ నుంచి ముగ్గురు మహిళలకు చోటు దక్కింది. వారిలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అగ్రస్థానంలో నిలిచారు. ఫోర్బ్స్ జాబితాలో నిర్మలా సీతారామన్ ఉండడం వరుసగా ఇది ఆరోసారి కావడం గమనార్హం. తొలిసారి 2019లో 34వ ర్యాంకు, 2020లో 41వ స్థానం, 2021లో 37వ స్థానం, 2022లో 36వ స్థానం, 2023లో 32వ స్థానంలో నిలిచారు. 2024లో ఏకంగా 4 స్థానాలు ఎగబాకి 28వ స్థానంలో నిలిచారు. ఈ జాబితాలో రెండో మహిళ రోష్ని నాడార్ మల్హోత్రా, మూడో మహిళ కిరణ్ మజుందార్-షా. గ్లోబల్ చేంజ్ మేకర్లలో ఈ ముగ్గురు ఈ భారతీయ మహిళలు తమ తమ రంగాలలో విశేషమైన పురోగతిని సాధించారు.ప్రపంచవ్యాప్తంగా అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో 28వ స్థానంలో నిలిచిన నిర్మలా సీతారామన్ రాజకీయాలలోకి రాకముందు సీతారామన్ యుకె లోని అగ్రికల్చరల్ ఇంజనీర్స్ అసోసియేషన్, బి బి సి వరల్డ్ సర్వీస్‌లో కీలక పదవులను నిర్వహించారు. ఆమె భారత జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా కూడా పనిచేశారు. ఇక ఈ జాబితలో భారత్ నుంచి హెచ్‌సీఎల్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ రోష్నీ నాడార్ మల్హోత్రా 81వ స్థానం దక్కించుకున్నారు. గతేడాది ఆమె 60వ స్థానంలో ఉన్నారు. బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందర్ షా 82వ స్థానంలో నిలిచారు. గతేడాది ఆమె 91వ స్థానంలో నిలిచారు. ఫోర్బ్స్ శక్తిమంతమైన మహిళగా చోటు దక్కించుకున్నారు. ఫోర్బ్స్ జాబితాలో యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ దెర్ లెయెన్ మరోసారి అగ్రస్థానం దక్కించుకున్నారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ అధిపతి క్రిస్టినా లగార్డ్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని రెండు, మూడు స్థానాలను సొంతం చేసుకున్నారు.ఈ జాబితాలో బిల్‌గేట్స్ మాజీ భార్య మిలిందా ఫ్రెంచ్ గేట్స్ 8వ స్థానం, అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ మాజీ సతీమణి మెకంజీ స్కాట్ 9వ స్థానం, ప్రముఖ పాప్ గాయని టేలర్ స్విఫ్ట్ 23 వ స్థానంలో ఉన్నారు. కాగా ఫోర్బ్స్ యేటా వ్యాపారం, వినోదం, రాజకీయాలు, దాతృత్వం, విధాన రూపకల్పన వంటి పలు రంగాలకు చెందిన ప్రభావవంతమైన వ్యక్తుల ర్యాంకింగ్‌ను విడుదల చేస్తుందన్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా వంద మంది శక్తివంతమైన మహిళల జాబితాను విడుదల చేసింది.

రాజ్యసభ ఎంపీగా ఆర్.కృష్ణయ్య ఏకగ్రీవం 3లో..

## లోక్‌సభలో ప్రియాంక తొలి ప్రసంగం




**టీ మీడియా ,డిసెంబర్ 13,న్యూఢిల్లీ :** కాంగ్రెస్ నాయకురాలు, వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా ఈరోజు లోక్‌సభలో తొలిసారిగా ప్రసంగించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చ పెట్టారు. ఈ చర్చలో భాగంగా ప్రియాంక ప్రసంగించారు. కాగా, ప్రియాంక గాంధీ ఇటీవల జరిగిన వయనాడ్ ఉప ఎన్నికల్లో నాలుగు లక్షల మెజార్టీతో గెలుపొందారు. తన సోదరుడు రాహుల్ ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్, రారుబరేలీ స్థానాల నుంచి పోటీ చేసి గెలుపొందారు. అయితే ఒక స్థానానికే ప్రాతినిధ్యం వహించాల్సి రావడంతో.. వయనాడ్ స్థానానికి ఆయన రాజీనామా చేశారు. దీంతో వయనాడ్ స్థానానికి ఉప ఎన్నిక జరిగింది. తాజాగా జరిగిన ఉప ఎన్నికలో ప్రియాంక భారీ మెజార్టీతో గెలుపొందింది. ఎంపీగా పార్లమెంటులో అడుగుపెట్టిన తర్వాత%%% ప్రియాంక అదానీ ముడుపుల వ్యవహారంపై ప్రతిపక్షాలు పార్లమెంటు వెలుపల చేసే నిరసనల్లోనూ చురుకుగా పాల్గొంటున్నారు.

## త్యాగం మన దేశానికి స్ఫూర్తినిస్తుంది

### -ప్రధాని మోడీ



**టీ మీడియా, డిసెంబర్ 13, న్యూఢిల్లీ :** 2001 డిసెంబర్ 13న సాయుధ ఇస్లామిక్ ఉగ్రవాదులు భారత పార్లమెంట్‌పై దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు ఢిల్లీ పోలీసు సిబ్బంది, ఒక సిఆర్‌పిఎఫ్ మహిళతోపాటు, ఇద్దరు పార్లమెంటు భద్రతా సిబ్బంది మృతి చెందారు. ఈ దాడిలో అమరులైన వారికి శుక్రవార) ప్రధాని మోడీ నివాళులర్పించారు. పార్లమెంటు ఆవరణలో అమరుల చిత్రపటాలకు పూలు వేసి ప్రధాని నివాళులర్పించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మోడీ '2001 పార్లమెంటు దాడిలో అమురులైన వారి త్యాగం దేశానికి ఎప్పటికీ స్ఫూర్తినిస్తుంది. వారి ధైర్యం, అంకితభావానికి మేము ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటాము' అని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.అమరవీరులకు కృతజ్ఞతతో దేశం తరపున నివాళులు అర్పిస్తున్నాము. ఇదేరోజు పార్లమెంటు హౌస్‌పై జరిగిన ఉగ్రదాడిలో అమరులైన భారతమాత వీర జవాన్లను స్మరించుకుంటున్నామని.. దేశమంతా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏకమై నివాళులు అర్పిస్తున్నట్లు ఖర్గే తెలిపారు.

ఉగ్రవాదుల దాడి సమయంలో ప్రజాస్వామ్య దేవాలయాన్ని, దేశాన్ని రక్షించడానికి తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన ఈరోజు మనకు గుర్తుచేస్తుంది. ఈ దాడిలో మృతిచెందిన వీర జవాన్లకు లక్షలాది వందనాలు అని ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

గతేడాది కూడా ఇదేరోజు పార్లమెంటులో దాడి జరిగింది. ఇద్దరు అగంతకులు పార్లమెంటులోకి ప్రవేశించి రంగు పొగను వదిలారు. ఈ ఘటన కూడా దేశవ్యాప్తంగా సంచనలనం రేపింది.

# తుంగను తవ్వేస్తున్న ఇసుక దొంగలు



**టీ మీడియా, డిసెంబర్ 13,నందవరం (కర్నూలు) :** నాగలదీన్నె గ్రామం తుంగభద్ర నదిలో ఇసుక దొంగలు విచ్చలవిడిగా ఇసుకను తవ్వేస్తున్నారు. మూడు రోజుల నుండి తుంగభద్రా నది నుండి ఎమ్మిగనూరు, నందవరం మండలంలో వివిధ గ్రామాలకు యథేచ్ఛగా కొంతమంది వ్యక్తులు ఇసుకను తరలిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇసుక పాలసీ మధ్యతరగతి కుటుంబాలకు అందని ద్రాక్షలా మారింది. మధ్యతరగతి కుటుంబానికి ఇల్లు నిర్మించుకోవాలంటే ట్రాక్టర్ ఇసుకకు 4 నుండి 6 వేల రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి వస్తుంది. కొంతమంది వ్యక్తులు మాత్రం అక్రమంగా ఉచితంగా ఇసుకను తరలిస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా తుంగభద్రా నదిలో ఇసుకను తరలిస్తుండడం వల్ల గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ ఇసుక రవాణా గ్రామానికి తాగునీటి ఎద్దడి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రాష్ట్రాలను కలుపుతూ నిర్మించిన నాగలదిన్నె వంతెనకు ఇసుక తవ్వకాల వలన ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

నిర్లక్ష్యంగా పోలీసు, రెవెన్యూ శాఖ లు


తుంగభద్రా నదిలో యథేచ్ఛగా ఇసుక రవాణా కొనసాగించిన పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వ్యక్తులను అడ్డగించి అడిగితే వారి దగ్గర ఏ విధమైనటువంటి ప్రభుత్వ అనుమతులు లేవు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఇసుక రీచ్ ద్వారా ఇసుకను తీసుకువెళ్లాలి. అవేమీ లెక్క చేయకుండా కొంతమంది వ్యక్తులు ఇసుకను రవాణా చేయడం జరుగుతుంది. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తూ ఉన్న అలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకోవడంలో రెవెన్యూ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నాగలదిన్నె నుండి ఎమ్మిగనూరుకు ఇసుక రవాణా చేసే వ్యక్తులు నందవరం పోలీస్ స్టేషన్ ముందుగానే ట్రాక్టర్లను తరలించడం జరుగుతుంది. స్టేషన్ ముందు అక్రమంగా ఇసుకను రవాణా చేస్తూ ఉన్న పోలీసు అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

# మక్తల్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు

- ఉద్యమంలో నేను ముందుంటా
- ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి




**టీ మీడియా, డిసెంబర్ 13,మక్తల్ :**మక్తల్ రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నెహ్రూగంజ్ లో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య వక్త ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఏ సలీం, ఎస్ కిరణ్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్త డా. వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మక్తల్ పట్టణ మరియు పరిసర ప్రాంతాల్లో రాజకీయంగా, ఆర్థికంగా, వ్యవసాయ వనరుల కలిగిన ప్రాంతం, 7 మండలాలు కలిగిన నియోజకవర్గ కేంద్రం. రైల్వే స్టేషను, రవాణా సౌకర్యాలకు అనుకూలంగా ఉన్న కేంద్రం. ఈ మధ్యకాలంలోనే కోర్టు, ఫైర్ స్టేషన్, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ రావడం జరిగింది. కృష్ణ మండల పరిధిలో రైల్వే జంక్షన్, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న ప్రాంతం మన మక్తల్ నియోజకవర్గం లో ఉన్నవి. సంగంబండ రిజర్వాయర్ ద్వారా నీటి వనరులు కలిగినటువంటి నియోజకవర్గం. 16 లిఫ్టులు కలిగిన ప్రాంతం. మునిసిపాలిటీ కేంద్రంగా కూడా ఉన్నది. మాగనూరు మక్తల్ పరిసర ప్రాంతాలలో ఇటుక బట్టీల ఫ్యాక్టరీలు అనేకంగా వెలసి ఉన్నాయి. వ్యాపార కేంద్రంగా కూడా దినదిన అభివృద్ధి చెందుతున్నది. ఇన్ని రకాల హర్హత కలిగినటువంటి మక్తల్ రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జిల్లాల విభజన సందర్భంగా మక్తల్ జిల్లా కేంద్రంగా ప్రకటించాలని వాని వినిపించారు. కానీ నెరవేరలేదు. అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని ఉద్యమ నిర్మాణం చేయాల్సిన బాధ్యత ఉందని భావిస్తున్నాము. మక్తల్ రెవెన్యూ డివిజన్ సాధించకపోతే శాసనసభ్యులుగా గెలిచి కూడా లాభం లేదని అన్నారు. అఖిలపక్షం రెవిన్యూ డివిజన్ సాధన కోసం ఏ కార్యక్రమం తీసుకున్న నేను ముందుంటా అని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ ప్రకటించడానికి సుముఖంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి అఖిలపక్షాన్ని తీసుకువెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, బోయ రవి, సూరయ్య గౌడ్, కట్టా సురేష్, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, రాజుల ఆశి రెడ్డి, చిన్న అనుమంతు, రాజేష్ గౌడ్, కౌన్సిలర్ అన్వర్, విష్ణువర్ధన్ రెడ్డి, చిట్యాల జుబెర్,బి.ఎన్ నాయుడు, బిజెపి నాయకులు బలరాం రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మల్లికార్జున్, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎం కృష్ణ జిల్లా నాయకులు ఏ సలీం, ఎస్ కిరణ్, సబ్ డివిజన్ కార్యదర్శి భగవంతు, సిపిఐఎం నాయకులు గోవిందరాజ్,పుంజనూరు ఆంజనేయులు బీఎస్పీ నాయకులు సురేష్, నరసింహ, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,ఆల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి రఘు ప్రసన్న బట్, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు పృథ్వీరాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు జీనుగరాల నాగేష్, టీఎన్జీవోస్ నాయకులు మున్వర్ ఆలీ టీజేఏసీ నాయకులు సూర్య ప్రకాష్ టీచర్, అంబేద్కర్ సంఘము సలహాదారు పోలప్ప, టి యూ సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏజీ భుట్టో, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, ఏఐపీకేఎస్ జిల్లా నాయకులు వెంకటేష్, రాజు,పి వై ఎల్ జిల్లా నాయకులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## నష్టాల బాట స్టాక్ మార్కెట్లు

**టీ మీడియా, డిసెంబర్ 13, ముంబయి :** స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో నడుస్తున్నాయి. శుక్రవారం ఉదయం 10 గంటల 40 నిముషాలకు సెన్సెక్స్ 1,125 పాయింట్లు నష్టపోయి 80,164 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ 348 పాయింట్లు నష్టపోయి 24,209 వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల అంశాలు, డాలర్ విలువ పెరగడం మదుపర్లను ఆందోళనకు గురిచేస్తోంది. మరోవైపు విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్ఐఐ) పెట్టుబడులను ఉపసంహరించుకుంటుండటంతో స్టాక్ మార్కెట్లు నష్టాల బాటపట్టాయి.

## సమస్యలు పరిష్కరిస్తా మంత్రి సీతక్క



**టీ మీడియా, డిసెంబర్ 13, బాసర:** విద్యార్థుల సమస్యలను సావధానంగా విని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం మంత్రి మంత్రి సీతక్క ఎమ్మెల్యే రామారావు పటేల్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్సీ దండే విటల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి యూనివర్సిటీని సందర్శించారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులో విద్యార్థులతో మంత్రి సీతక్క మాట్లాడారుఈ సందర్భంగా విద్యార్థులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా సరిపడ ఫాకల్టీ లేకపోవడం పట్ల చదువుకు ఇబ్బందులు కలుగుతున్నాయని, 60శాతం మంది విద్యార్థినీలు ఉన్న యూనివర్సిటీలో రెగ్యులర్ గైనకాలజిస్ట్ ను నియమించాలని, మహిళా కేర్ టేకర్లను నియమించాలని, గతంలో ఉన్న మెస్ యాజమాన్యాలే ఉన్నాయని, వారిని మార్చాలని, మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు విద్యార్థుల సమస్యలను సావధానంగా విన్న మంత్రి విడతల వారీగా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన మంత్రి తక్షణం కోటి రూపాయలను యూనివర్సిటీకి మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీయుకేటి ఇంఛార్జి విసి గోవర్ధన్, విద్యార్థులు ఆర్జియుకేటి అధికారులు పాల్గొన్నారు.



## ఎస్సైని సన్మానించిన వాల్మీకి నాయకులు

**టీ మీడియా, డిసెంబర్13,చిన్నంబావి:** మండలం నూతన ఎస్సైగా జగన్మోహన్, బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల వాల్మీకి నాయకులు ఎస్సైని కలిసి మర్యాదపూర్వకంగా శాలవాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల వాల్మీకి సంఘం అధ్యక్షుడు బాలకృష్ణ, వాల్మీకి నాయకులు సుధాకర్ నాయుడు, రామకృష్ణ, గంగారి శ్రీనివాసులు, జగదీష్, ఉమేష్ నాయుడు, రాజకుమార్, జేవి కృష్ణమ నాయుడు, స్వామి నాయుడు, సత్యనారాయణ, రాము, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధికారి డా శ్రీనివాసులు



**టీ మీడియా, డిసెంబర్ 13, వనపర్తి బ్యూరో :** వీపనగండల మండల తెలంగాణ రెసిడెన్షియల్ కాలేజి ని సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించి, వారికి ఆరోగ్యం పట్ల శ్రద్ధ గురించి వివరించిన వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధికారి డా శ్రీనివాసులు.మానసిక ప్రశాంతత వ్యక్తిగత పరిశుభ్రత గురించి తెలియ చేసినారు, రాబోవు పరీక్షల పట్ల భయాందోళన చెందాల్సిన అవసరం లేదని,మానవ జీవితం చాల విలువైంది అని, నేటి మీరే రాబోయే తరానికి ఆదర్శం కావాలని,కష్టపడి,ఇష్టం తో చదివి అనుకున్నది సాధించాలని చెప్పినారు, అర్బీఎస్కే టీమ్ కు వారానికి రెండు సార్లు కాలేజి సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షల చేయాలని ఆదేశించినారు. ఏలాంటి అనారోగ్య సమస్యలు ఉన్న మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటలు ఆరోగ్య సేవలు అందుబాటు లో ఉన్నదని తెలిపారు. కంటి పరీక్షలు కూడ నిర్వహించి, మానసిక ఆరోగ్య కౌన్సిలర్ ద్వారా విద్యార్థులకు మానసిక ఆందోళన మీద అవగాహన కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**టీ మీడియా ,డిసెంబర్ 13 ,దేవరకద్ర:**దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో దేవరకద్ర, కౌకుంట్ల మండలాల కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు స్థానిక నాయకులు, అధికారులతో కలసి లబ్దిదారులకు చెక్ లు పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన,గత ప్రభుత్వ విధ్వంసాన్ని చక్కదిద్దుకుంటూ గత ప్రభుత్వం చేసిన అప్పులకు నెలకు 6000 వేల కోట్ల మిత్తి కట్టుకుంటూ, ఒక్కొక్కటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, అందులో భాగంగా అధికారం చేపట్టిన 2 రోజులకే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ తదితర హామీలు నెరవేర్చామని, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని, త్వరలో రైతు భరోసా వేస్తామని తెలిపారు, వరి ధాన్యం కోతలు మొదలు కాకముందే రైతుల సౌకర్యార్థం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, 500 బోనస్ ను సైతం రెండు రోజుల్లో రైతుల అకౌంట్లలలో వేయడం జరిగిందని తెలియజేసారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పారదర్శకంగా పార్టీలకతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని వారికి ప్రజలే మరో సారి తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా అన్నారు.




## సి సి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**టీ మీడియా ,డిసెంబర్ 13,ఆత్మకూర్ :**ఆత్మకూరు మండలం పిన్నంచర్ల గ్రామంలో సీసీడీ రోడ్డు నిర్మాణాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఇటీవల మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ప్రతి గ్రామానికి సిసి రోడ్డు నిధులు కేటాయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శిభాస్కర్,కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, మండల అధ్యక్షుడు పరమేష్, సీనియర్ నాయకుడు రహమతుల్లా,రాజన్న మచ్చేందర్ గౌడ్, సత్తన్న గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### భారతీయ జనతా పార్టీ

## బూత్ , మండల కమిటీ ఎన్నిక



**టీ మీడియా ,డిసెంబర్ 13, మక్తల్:**నారాయణ పేట జిల్లా మరికల్, ధన్వాడ నారాయణపేట రూరల్ నారాయణపేట మండలం దామరగిద్ద, కోయిలకొండ మండలాలలో నేడు ఉదయం భూత్ కమిటీ మరియు మండల కమిటీ ఎన్నిక ప్రక్రియలో భాగంగా నారాయణపేట జిల్లా ఇంచార్జి శ్రీ చింతల రామచంద్రారెడ్డి విచ్చేసిన పైన తెలుపబడిన మండలాలలో నూతనంగా ఎన్నికైన భూత్ కమిటీ సభ్యులు, మండల పదాధికారులు, మండల అధ్యక్ష బాధ్యతలు కావాలనుకునే బీజేపీ నాయకులూ, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు శ్రీనన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి మరియు బీజేపీ మండల నాయకులు , పదాదికరులు , బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, బీజేపీ కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## మృతుల కుటుంబానికి ఆర్థిక సాయం అందించిను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**టీ మీడియా, డిసెంబర్ 13, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణంలో 14వ వార్డుకు చెందిన వెంకటస్వామి మరణించడం జరిగింది. స్థానిక కౌన్సిలర్ బ్రహ్మచారి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ , నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, టిపిసిసి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, చీర్ల రమేష్ సాగర్, రాములు, కార్తీక్ ,సాయి, శ్యామ్, రామకృష్ణ, బన్నీ, రాజు అందరూ కలిసి మరణించిన వెంకటస్వామి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. అనంతరం 14వ వార్డుకు చెందిన భార్గవి మరణించడం జరిగింది. భార్గవి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.




## నూతన పద్ధతుల్లో వ్యవసాయం ద్వారా ఆర్థిక అభివృద్ధి

**టీ మీడియా, డిసెంబర్ 13, వనపర్తి బ్యూరో :** ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం డైమండ్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా పాలెంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ రంగానికి చెందిన వివిధ రకాల పనిముట్లను చిన్నారెడ్డి పరిశీలించారు.నూతన పద్ధతుల్లో వ్యవసాయం చేయడం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధ్యం అవుతుందని చిన్నారెడ్డి అన్నారు.

## మృతుని కుటుంబానికి అండ

### -కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్



**టీ మీడియా, డిసెంబర్ 13, వనపర్తి బ్యూరో :**శ్రీ రంగాపూర్ మండల కేంద్రంకు చెందిన అటెండర్ గొల్ల ఆడేం అయ్యన్న అనారోగ్యంతో గురువారం స్వర్గస్తులయ్యారు. ఇటీ విషయం తెలుసుకున్న వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్ శ్రీరంగాపూర్ మండల్ మాజీ జెడ్పిటిసి సభ్యులు వారి కుటుంబ సభ్యులకు కొంత ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ తరపున అండగా ఉంటామని మండల కాంగ్రెస్ నాయకులు ద్వారా హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ టౌన్ అధ్యక్షుడు బి. కుమ్మరి గోవిందు, మండల ఉపాధ్యక్షులు విష్ణు ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శటమోని రామచంద్రి, రైతు కమిటీ అధ్యక్షుడు పి. రాముడు,పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, పట్టణ వైస్ ప్రసిడెంట్ రామరాజు, మాజీ వార్డ్ మెంబర్ మద్దిలేటి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం గంగాధర్,రవి, బహుజన రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు లక్ష్యం

### -ఎస్సై కురుమయ్య

**టీ మీడియా,డిసెంబర్13, నర్వ:** నర్వ మండల మండలంలోని అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ప్రారంభం చేయాలని, నర్వ మండలంలోని ప్రతి గ్రామంలో ఎక్కడ గొడవలు మరియు దొంగతనాలు మరియు అవినీతి జరగకుండా అరికట్టాలని మంచి దృక్పథంతో ముందుకు నడుస్తున్న శుభ సందర్భంగా శాలువా మరియు స్వీట్లతో ఎస్సైని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్వ మండల ఎన్ ఎస్ యు ఐ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, పెద్దకడుమూరు గ్రామానికి చెందిన కాడేపాగా శివలింగం , చేన్నప్ప, హనుమంతు, జి గోవింద్ గారు, దేవదాసు, పరశు రాం,ఎల్లంపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో భారీ అగ్నిప్రమాదం

### -ఏడుగురు మృతి



**టీ మీడియా, డిసెంబర్ 13,చెన్నై :** తమిళనాడులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందారు. 20 మందికిపైగా గాయాలపాలయ్యారు. ఈ ఘటన గురువారం అర్ధరాత్రి సమయంలో జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి దిండిగల్ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ పూంగోడి తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడులోని దిండిగల్ జిల్లా గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటల్ని ఆర్పివేశారు. ఆసుపత్రిలో చిక్కుకుపోయిన రోగులను రక్షించి ఇతర ఆసుపత్రులకు తరలించామని కలెక్టర్ పూంగోడి తెలిపారు. పొగ కారణంగా స్పృహ కోల్పోయిన కొందరు సిబ్బందిని సైతం రక్షించి చికిత్స నిమిత్తం వేరే ఆసుపత్రికి తరలించామని ఆయన పేర్కొన్నారు. మృతుల్లో ఓ బాలుడు కూడా ఉన్నట్లు తెలిసింది. ఆసుపత్రి భవనంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి వారు దర్యాప్తు చేపట్టారు.



## వాల్మీకి కి గణ సన్మానం

**టీ మీడియా ,డిసెంబర్ 13,చిన్నంబావి:** మండలం వాల్మీకి చౌరస్తాలో మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా ఎన్నిక అయినా వాల్మీకి గంగారి శ్రీనివాసులు, ను మండలం వాల్మీకి సంఘం అధ్యక్షుడు వాల్మీకి సంఘం నాయకులు మండల పరిధిలో గల వాల్మీకి గుడి దగ్గర శాలువాతో సన్మానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వాల్మికి సంఘం అధ్యక్షుడు శ్రీ బాలకృష్ణ, మాజీ అధ్యక్షులు రామకృష్ణ, రాజుకుమార్, మండల వాల్మీకి నాయకులు సుధాకర్, జే వి కె నాయుడు, ఉమేష్, సత్యం, రామకృష్ణ, స్వామి నాయుడు, శ్రీను, రాజు. గోపాల్, సంఘం సభ్యులు పాల్గొని వారికి అభినందనలు తెలిపారు.

# అల్లు అర్జున్ అరెస్ట్..



- కన్నీళ్లు పెట్టిన స్నేహా..
- ముందు హైడ్రామా..

టి మీడియా, డిసెంబర్ 13,హైదరాబాద్ బ్యూరో:ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్ ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. పుష్ప -2 బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోయింది.. అయితే ఈ ఘటనపైస్పందించారు అల్లు అర్జున్. రేవతి గారి ఫ్యామిలీకి అల్లు అర్జున్ సంతాపం తెలియజేశారు. తన తరఫున బాధిత కుటుంబానికి 25లక్షలు అందిస్తానని చెప్పారాయన. అయితే అల్లు అర్జున్‌తో పాటు సంధ్య యాజమాన్యం అల్లు అర్జున్ వ్యక్తిగత భద్రత సిబ్బందిపై కేసు నమోదైంది. 105, 118(1)%తీ/ష3(5) దీచీూ% యాక్ట్ కింద కేసు నమోదైంది. తొక్కిసలాటకు థియేటర్ యాజమాన్యమే కారణమని పోలీసులు ఆరోపించారు. అల్లు అర్జున్‌ను నిందితుడిగా చేర్చారు పోలీసులు. ఈ కేసులో ఇప్పటికే సంధ్య థియేటర్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి, అరెస్టు చేశారు. చిక్కడపల్లి పోలీసులు బన్నీని అరెస్ట్ చేయడంతో స్నేహారెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. పోలీసులు ఇంటికి రావడంతో టెన్షన్ పడిన స్నేహారెడ్డి. భార్య భుజం తట్టి ధైర్యం చెప్పారు అల్లు అర్జున్.డిసెంబర్ 4, రాత్రి 9గంటలకు హైదరాబాద్ సంధ్య థియేటర్‌కు పరిమితికి మించి ప్రేక్షకులు రావడంతో తొక్కిసలాట జరిగింది. గేట్ దగ్గరకు జనాలు చొచ్చుకురావడంతో అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడి రేవతి అనే మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు ఇంకా చికిత్స పొందుతున్నారు.దిస్ ఈజ్ టూ మచ్.. పోలీసుల తీరుపై అల్లు అర్జున్



అసహనం.. అరెస్టుకు ముందు హైడ్రామా..

అల్లు అర్జున్ అరెస్ట్ సమయంలో హైడ్రామా నెలకొంది.. పోలీసుల తీరుపై అల్లు అర్జున్ అసహనం వ్యక్తంచేశారు.. దుస్తులు మార్చుకునే సమయం కూడా ఇవ్వలేదంటూ అల్లు అర్జున్ పేర్కొన్నారు.. పోలీసులు నేరుగా ఇంట్లోకి రావడంపై అభ్యంతరం వ్యక్తంచేశారు.. ఇది టూమచ్ అంటూ పోలీసుల తీరుపై అల్లు అర్జున్ ఆగ్రహం వ్యక్తంచేశారు.

### అరెస్టుకు ముందు హైడ్రామా..

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో చిక్కడపల్లి పోలీసులు అల్లు అర్జున్ ను అరెస్ట్ చేశారు.. డిసెంబర్ నాలుగో తేదీన బెనిఫిట్ షో సందర్భంగా తొక్కిసలాట విషయం తెలిసిందే.. ఈ ఘటనలో రేవతి అనే మహిళ చనిపోయింది.. ఆమె కొడుకు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.. అయితే.. ఈ కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.. ఈ కేసు దర్యాప్తులో భాగంగా చిక్కడపల్లి పోలీసులు శుక్రవారం అల్లు అర్జున్ ఇంటికెళ్లి ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అయితే.. అల్లు అర్జున్ అరెస్ట్ సమయంలో హైడ్రామా నెలకొంది.. పోలీసుల తీరుపై అల్లు అర్జున్ అసహనం వ్యక్తంచేశారు.. దుస్తులు మార్చుకునే సమయం కూడా ఇవ్వలేదంటూ అల్లు అర్జున్ పేర్కొన్నారు.. పోలీసులు నేరుగా ఇంట్లోకి రావడంపై అభ్యంతరం వ్యక్తంచేశారు.. ఇది టూమచ్ అంటూ పోలీసుల తీరుపై అల్లు అర్జున్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తీసుకెళ్లడం తప్పుకాదని.. అరెస్టు చేయడం తప్పుకాదని.. కానీ.. డ్రెస్ కూడా మర్చుకోనివ్వరా.. ? టు మచ్ .. ఇది మంచి విషయం కాదంటూ అల్లు అర్జున్ పేర్కొన్నారు.అల్లు అరవింద్ కూడా అర్జున్‌తోపాటు పోలీస్ వాహనం ఎక్కడంతో.. వద్దని వారించిన బన్నీ. దీనికి సంబంధించి ఏం జరిగినా.. అది మంచైనా, చెడైనా అంతా నాదేనంటూ తండ్రిని అల్లు అర్జున్ పోలీస్ వాహనం నుంచి దించేశారు.అల్లు అర్జున్ అరెస్ట్ తర్వాత పోలీసులు చిక్కడ పల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు.. ప్రస్తుతం అల్లు అర్జున్ స్టేట్మెంట్ ను పోలీసులు రికార్డ్ చేస్తున్నారు. రిమాండ్ రిపోర్ట్ రెడీ అనంతరం పోలీసులు అల్లు అర్జున్ ను గాంధీ ఆసుపత్రికి తరలించనున్నారు. ఆ తర్వాత అల్లు అర్జున్ ను నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టనున్నారు.పుష్ప -2 బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోయింది.. అయితే ఈ ఘటనపై స్పందించారు అల్లు అర్జున్. రేవతి గారి ఫ్యామిలీకి అల్లు అర్జున్ సంతాపం తెలియజేశారు. తన తరఫున బాధిత కుటుంబానికి 25లక్షలు అందిస్తానని చెప్పారాయన. అయితే అల్లు అర్జున్‌తో పాటు సంధ్య యాజమాన్యం అల్లు అర్జున్ వ్యక్తిగత భద్రత సిబ్బందిపై కేసు నమోదైంది. 105, 118(1)%తీ/ష3(5) దీచీూ% యాక్ట్ కింద కేసు నమోదైంది. తొక్కిసలాటకు థియేటర్ యాజమాన్యమే కారణమని పోలీసులు ఆరోపించారు. అల్లు అర్జున్‌ను నిందితుడిగా చేర్చారు పోలీసులు. ఈ కేసులో ఇప్పటికే సంధ్య థియేటర్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి, అరెస్టు చేశారు.



## రాజ్యసభ ఎంపీగా ఆర్.కృష్ణయ్య ఏకగ్రీవం

### -వారికి కృతజ్ఞతలు.

**టీ మీడియా ,డిసెంబర్ 13,అమరావతి:**రాజ్యసభ ఎంపీ గా ఆర్. కృష్ణయ్య మరోసారి ఏకగ్రీవం అయ్యారు. శుక్రవారం రిటర్నింగ్ ఆఫీసర్ నుంచి నియామకపత్రం అందుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు అభినందనలు వెల్లువెత్తుతాయి.ఇక నియామకపత్రం తీసుకున్న సమయంలో ఆయన వెంట బీసీ సంక్షేమ సంఘం జాతీయ యువజన అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ తదితరులున్నారు. అనంతరం కృష్ణయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి రాజ్యసభ సభ్యులుగా తనకు అవకాశం కల్పించినందుకు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షులు జేపీ నడ్డా, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గత 40 సంవత్సరాలుగా తాను బీసీలకు చేస్తున్న సేవలను గుర్తించి తనకు రాజ్యసభ సభ్యులుగా అవకాశం ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నట్టు వెల్లడించారు. పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా ఉద్యమం నేడు కీలక దశకు చేరుకున్నదని వివరించారు. దేశ ప్రధాని మోడీ పార్లమెంట్లో బీసీ బిల్లుకు అనుకూలంగా ఉన్నారని వివరించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో బీసీలకు అందుతున్న సంక్షేమ పథకాలు యావత్ భారతదేశం మొత్తం అందేలాగా నరేంద్ర మోడీతో చర్చించి రూట్ మ్యాప్ ఖరారు చేసామని ఆయన స్పష్టం చేశారు.



## ఏజెన్సీలో చలి పులి..

### -వణికిపోతున్న ప్రజలు

**టీ మీడియా ,డిసెంబర్ 13,ఆదిలాబాద్ :** ఒక వైపు పులి.. మరో వైపు చలి.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రజలు వణికిపోతున్నారు. ఉత్తరాది నుండి వీస్తున్న చలిగాలులతో ప్రజలు గజగజలాడుతున్నారు. అల్పపీడన ద్రోణి తీరం దాటడంతో రోజురోజుకు కనిష్ట ఉష్ణోగ్రతలు బెంబేలెత్తిస్తున్నాయి.నిన్న, మొన్నటి వరకు పెద్దపులుల సంచారం పల్లె సామాన్య జనానికి కంటి మీద కునుకు లేకుండా చేయగా, రెండు రోజులుగా పడిపోతున్న ఉష్ణోగ్రతలకు జనజీవనం స్తంభించిపోతోంది. ఉదయం రాత్రి వేళల్లో 6 నుంచి 9 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదవుతుండగా, మరో వారం రోజుల్లో ఐదు నుంచి మూడు డిగ్రీలకు పడిపోయే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది.దట్టంగా కమ్మేసే పొగ మంచు, అతి శీతల పవనాల నేపథ్యంలో వృద్ధులు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.


### 24 మండల్లాల్లో సింగిల్ డిజిట్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 24 మండలాల్లో సింగిల్ డిజిట్‌లో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో ఎనిమిది డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. కొమురం భీం జిల్లా సిర్పూర్‌టీలో 8.3 డిగ్రీలు, భీంపూర్ అర్లిటిలో 8 డిగ్రీలు, మావల, జైనథ్, ఆదిలాబాద్ రూరల్, గుడిహత్నూర్, బజార్హత్నూర్, బేల, బోథ్ మండలాల్లో 8 నుండి 9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

నిర్మల్ జిల్లా పెంబి మండలంలో 8.3 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా తపాలాపూర్ లో 10.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదయింది. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కొమురం భీం జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. మెదక్ జిల్లా శివంపేటలో గురువారం అత్యల్పంగా 9.4 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా నల్లపల్లిలో 9.7 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది.

## అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్

**టీ మీడియా, డిసెంబర్ 13, హైదరాబాద్:** నటుడు అల్లు అర్జున్‌కు తెలంగాణ హైకోర్టులో మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. పిటిషన్లపై ఇటు నాంపల్లి కోర్టులో.. అటు తెలంగాణ హైకోర్టులో కాసేపు వ్యవధిలో ఒకేసారి వాదనలు జరిగాయి. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడంతో ఆయన్ని పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. అయితే.. హైకోర్టులో మాత్రం ఆయన ఊరట లభించింది. క్వాష్ పిటిషన్‌పై న్యాయస్థానం విచారణ చేపట్టింది. థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి మరణానికి




అల్లు అర్జున్ ప్రత్యక్షంగా కారణం కాదని ఆయన తరఫు లాయర్లు.. ఆయన ర్యాలీగా వెళ్లడం వల్లే తొక్కిసలాట జరిగిందని పోలీసుల తరఫు లాయర్లు వాదనలు వినిపించారు. ఈ క్రమంలో ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు ఆయనకు 4వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. రెగ్యులర్ బెయిల్ కోసం క్రింది కోర్టును సంప్రదించాలని తెలిపింది. ఈ సందర్భంగా "ఈ కేసులో పెట్టిన సెక్షన్లు అల్లు అర్జున్‌కు వర్తించవు. యాక్టర్ అయినంత మాత్రానా సామాన్య పౌరుడికి వర్తించే మినహాయింపులను నిరాకరించలేం. కేవలం నటుడు కాబట్టే 105, 118(1) సెక్షన్లు ఆపాదించాలా?. మృతురాలు రేవంత్ కుటుంబంపై సానుభూతి ఉంది. అంతమాత్రాన నేరాన్ని ఒకరిపై రుద్దలేం. అల్లు అర్జున్‌కు కూడా జీవించే హక్కు ఉంది"అని పేర్కొంటూ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఇక తీర్పు సందర్భంగా.. అర్ణబ్‌గోస్వామి వర్సెస్ మహారాష్ట్ర కేసులో సుప్రీం కోర్టు తీర్పును జడ్జి ప్రస్తావించారు. వ్యక్తిగత పూచీలు(రూ.50 వేలు)మీద బెయిల్ మంజూరు చేయాలంటూ చంచల్‌గూడ? జైలు సూపరిండెంట్‌కు హైకోర్టు ఆదేశించింది.వాదనల సందర్భంగా.. ఈ కేసులో పెట్టిన సెక్షన్లు అల్లు అర్జున్‌కు వర్తించవని లాయర్ నిరంజన్‌రెడ్డి ప్రస్తావించారు. అల్లు అర్జున్ తన ప్రతి సినిమా విడుదల రోజున థియేటర్‌కు వెళ్తారని తెలిపారు. థియేటర్ యాజమాన్యం, నిర్మాత పోలీసులకు సమాచారం ఇచ్చారని, అల్లు అర్జున్ రాత్రి 9.40కి సంధ్య థియేటర్‌కు వెళ్లి మొదటి అంతస్తులో కూర్చున్నారని పేర్కొన్నారు. తొక్కిసలాటలో మరణించిన మహిళ కింద అంతస్తులో ఉన్నారని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు.పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ తగిన భద్రత ఇవ్వలేదని అల్లు అర్జున్ న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. భద్రత కోరుతూ సంధ్యా థియేటర్ యాజమాన్యం చేసిన విజ్ఞప్తిని పోలీసులు తిరస్కరించారని, అయినా అల్లు అర్జున్ సంధ్యా థియేటర్‌కు వచ్చారని, అలా ర్యాలీగా వెళ్లడం వల్లే తొక్కిసలాట జరిగిందని పోలీసులు వాదించారు.

## భారత్ సంస్కరణలను వేగవంతం చేయాలి


### -ప్రపంచబ్యాంకు



**టీ మీడియా ,డిసెంబర్ 13,న్యూఢిల్లీ :** భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రధాని మోడీ తరచూ చెబుతుంటారు. ఇందులో భాగంగానే ఆయన వికసిత్ భారత్ అనే నినాదాన్ని ఎత్తుకున్నారు. భారత్ అధిక ఆదాయ దేశంగా మారడానికి నిర్మాణాత్మక సంస్కరణలను వేగవంతం చేయాలని భారతదేశ విధాన రూపకర్తలను ప్రపంచ బ్యాంకు (వరల్డ్ బ్యాంకు) ప్రధాన ఆర్థికవేత్త ఇండెర్మిట్ గిల్ కోరారు. ఈ నేపథ్యంలోనే కేంద్రం, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు నయా ఉదారవాద ఆర్థిక విధానాల్ని వేగవంతం చేస్తున్నాయి. ప్రపంచంలోనే భారత్‌అధికఆదాయదేశంగా మారాలంటే.. కొన్నింటికిప్రాధాన్యతనివ్వాలని, వాటిల్లో ప్రధానంగా నూతన సాంకేతికత,ఆవిష్కరణల ద్వారా ఉత్పాదకతను మెరుగుపరచడం వంటివి చేయాలని గిల్ సూచించారు. ముఖ్యంగా పెద్ద సంస్థల వృద్ధిని ప్రోత్సహించాలి. ఎందుకంటే అవి కొత్త కొత్త ఆవిష్కరణలకు ఇంజన్‌లుగా ఉంటాయని ఆయన సలహానిచ్చారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందాలంటే..నిర్మాణాత్మకసంస్కరణలనుప్రవేశపెట్టడానికి ఆర్థిక సంక్షోభ కాలాలను అవకాశాలుగా ఉపయోగించుకోవాలని ఆయన నొక్కి చెప్పారు. తాజాగా సిఐఐ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండిస్ట్రీ) యొక్క గ్లోబల్ ఎకనామిక్ పాలసీ ఫోరమ్ 2024లో గిల్ మాట్లాడుతూ.. భారతదేశ ఆర్థిక వ్యవస్థలో మూడు ప్రధాన నిర్మాణ అసమర్థతలను ఆయన ఎత్తిచూపారు.మొదటిది : మూలధనాన్ని తక్కువగా ఉపయోగించడం, ఉత్పాదకత లేని సంస్థల కార్యకలాపాల్ని కొనసాగించడం, సమర్థవంతమైన సంస్థలకు వనరుల పున:కేటాయింపు పరిమితం చేయడం.రెండవది : ప్రత్యేకించి మహిళల టాలెంట్‌ను తక్కువగా ఉపయోగించడం.

మూడవది : భారత్‌లో శక్తిసామర్థ్య నిష్పత్తులు ఎక్కువగా ఉన్నాయని, అందుకే ప్రపంచవ్యాప్తంగా శక్తిసామర్థ్యాలున్న దేశాల్లో భారత్ కూడా ఒకటిగా నిలిచింది,వాటినిసమర్థవంతంగాఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. అయితే ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వృద్ధి క్షీణిస్తోందని, గతరెండు దశాబ్దాలుగా అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లోనూ వృద్ధిరేటు కూడా సగానికి తగ్గిందని గిల్ అన్నారు.మరోవైపు ప్రపంచ బ్యాంకు విధానాలకనుగుణంగానే భారత్ వృద్ధిలో ప్రైవేటు భాగస్వామ్యం మరింత పెంచాలని పలు నివేదికలు తెలియజేస్తున్నాయి. భారత్ 2030 నాటికి 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడానికి మౌలిక సదుపాయాల అభివృద్ధికి 2.2 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడి అవసరం అని రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ 'నైట్ ఫ్రాంక్ ఇండియా (ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ యాజమాన్యంలోని ప్రాపర్టీ కన్సల్టెన్సీ)' గురువారం విడుదదల చేసిన తాజా నివేదిక తెలిపింది. 'భారత్ 2030 నాటికి భారత్ 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా వృద్ధి చెందాలంటే.. మౌలిక సదుపాయాల వృద్ధికి 2.2 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడి అత్యవసరమని ఈ నివేదిక పేర్కొంది. ఇంత పెట్టుబడి పెడితే.. 2024-2030 నాటికి సిఎజిఆర్ (కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్): సమ్మిళిత వృద్ధి10.1శాతంవృద్ధిచెందుతుందని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో నైట్ ఫ్రాంక్ ఇండియా సిఎండి శిశిర్ బైజల్ మాట్లాడుతూ.. 'మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయింపులను పెంచింది. దీంతో లాజిస్టిక్స్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ (ఎల్‌పిఐ)లో భారత్ ర్యాంకింగ్ కూడా పెరిగింది. 2014లో 54 నుండి 2023లో 38వ ర్యాకింగ్‌కి మెరుగుపడింది. దీనికి ప్రధాన కారణం గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశ మౌలిక సదుపాయాలను గణనీయంగా విస్తరించేందుకు విధాన నిర్ణేతలు దూకుడుగా ముందుకు సాగడమే' అని ఆయన అన్నారు. అలాగే భారత ఆర్థిక వృద్ధి, మౌలిక సదుపాయాల వృద్ధిలో ప్రైవేటు భాగస్వాముల పాత్ర కీలకంగా ఉందని బైజల్ చెప్పారు.

మౌలిక సదుపాయల పెట్టుబడులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కువగా ఆధారపడితే ద్రవ్యలోటు లక్ష్యాలను దెబ్బతీయవచ్చునని నైట్ ఫ్రాంక్ నివేదిక పేర్కొంది. ప్రైవేటు భాగస్వామ్యాన్ని పెంచడానికే 2025 నాటికి స్థూల ఆర్థిక లోటును 4.5 శాతానికి తగ్గించాలని కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని ఈ నివేదిక పేర్కొంది.



## దాబా వద్ద ప్రాక్టికల్ పరీక్షలు

### -రాసిన నర్సింగ్ స్టూడెంట్స్..

**టీ మీడియా ,డిసెంబర్ 13,భోపాల్:** నర్సులుగా శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఒక దాబా వద్ద ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. మొబైల్ ఫోన్లు, పుస్తకాలు చూసి కాపీ కొట్టారు. నర్సింగ్ స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఈ మోసాన్ని బయటపెట్టారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ఈ సంఘటన జరిగింది. జనరల్ నర్సింగ్, మిడ్‌వైఫరీ కోర్సు చేస్తున్న కొందరు విద్యార్థులు గ్వాలియర్-మోరెనా హైవేలోని దాబా వద్ద ప్రాక్టికల్ పరీక్షలు రాశారు. మొబైల్ ఫోన్లు, పుస్తకాల ద్వారా కాపీ కొట్టి చీటింగ్‌కు పాల్పడ్డారు.కాగా, నర్సింగ్ స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఉపేంద్ర సింగ్ గుర్జార్ కారులో మొరెనా నుంచి గ్వాలియర్‌కు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఈటరీ వద్ద నర్సింగ్ విద్యార్థులు పరీక్షలు రాయడాన్ని ఆయన గమనించారు. ఆ స్టూడెంట్స్ వద్దకు వెళ్లి దీని గురించి నిలదీశారు. మీ నర్సింగ్ కాలేజీలో సీట్లు లేవా? పరీక్షలు ఇక్కడ ఎందుకు రాస్తున్నారు? అని ప్రశ్నించారు. దీనిని వీడియో తీశారు.మరోవైపు జబల్‌పూర్ మెడికల్ యూనివర్సిటీ అధికారుల అండతో నర్సింగ్ కాలేజీ మాఫియాలు ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నాయని ఉపేంద్ర సింగ్ గుర్జార్ ఆరోపించారు. నర్సింగ్ విద్యార్థుల భవిష్యత్తును వారు నాశనం చేస్తున్నారని విమర్శించారు. దీనిపై చర్యల కోసం సీఎంకు ఫిర్యాదు చేస్తానని అన్నారు. అలాగే నర్సింగ్ విద్యార్థులతో కలిసి భోపాల్‌లో భారీ నిరసన చేపడతానని వెల్లడించారు. కాగా, ఆయన రికార్డ్ చేసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

దాబా వద్ద ప్రాక్టికల్ పరీక్షలు రాసిన నర్సింగ్ స్టూడెంట్స్.. వీడియో వైరల్ నర్సులుగా శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఒక దాబా వద్ద ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. మొబైల్ ఫోన్లు, పుస్తకాలు చూసి కాపీ కొట్టారు. నర్సింగ్ స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఈ మోసాన్ని బయటపెట్టారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## ఈవీఎం ప్రభుత్వాలు : సంజయ్ రౌత్



**టీ మీడియా ,డిసెంబర్ 13,న్యూఢిల్లీ :** జమిలి ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై ఉద్ధవ్ థాకరే శివసేన పార్టీ ఎంపీ సంజయ్ రౌత్ తీవ్ర విమర్శలు చేశారు. జమిలి ఎన్నికల నిర్వహణపై సరైన పరిశోధన, సరైన సవరణలు జరగలేదని రౌత్ వ్యాఖ్యానించారు. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా పరిణమిస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతేగాక ప్రధాని నరేంద్రమోదీ 2029 వరకు పదవిలో కొనసాగుతాడనే నమ్మకం తనకు లేదని అన్నారు.'జమిలి ఎన్నికలకు సంబంధించి సరైన సవరణలు, పరిశోధన జరగలేదు. ప్రధాని ఎప్పుడూ తన మనసులోని మాటలు చెబుతుంటాడు. కానీ ప్రజల మనసులో ఏముంది..? ప్రతిపక్షాల మనసులో ఏముంది..? అనే విషయాలను గురించి ఆయన ఆలోచించరు. మోదీ 2029 వరకు ప్రధానిగా కొనసాగుతారనేది నాకు అనుమానమే. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పెనుముప్పు. కేంద్రంలో, మహారాష్ట్రలో ఏర్పాటైన మీ ప్రభుత్వాలు ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కావు. అవి ఈవీఎంల ద్వారా ఏర్పాటైన ప్రభుత్వాలు' అని రౌత్ వ్యాఖ్యానించారు.మరోవైపు పలువురు కాంగ్రెస్ ఎంపీలు కూడా జమిలి ఎన్నికలపై తమ వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే అవకతవకలు జరిగే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి చేటు చేస్తుందని అభిప్రాయపడ్డారు. జమిలి ఎన్నికలు జరగడంవల్ల ఎన్నికల ఖర్చు భారీగా తగ్గిపోయి దేశ జీడీపీ 1.5 వరకు పెరిగే ఛాన్స్ ఉందని రామ్‌నాథ్ కోవింద్ కమిటీ చెప్పడాన్ని కొందరు కాంగ్రెస్ ఎంపీలు తప్పుపట్టారు.

మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఎజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఎజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
Spot Speed NEWS
T MEDIA టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook